నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023
PEDDAPALLI
పేజీలు : 12
PAGES


రామగుండం ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్న అధినేత కేసీఆర్

## నేడు ఖనికి గులాబీ బాస్



గోదావరిఖని: సీఎం సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ప్రగతిప్రదాత, సీఎం కేసీఆర్ నేడు గోదావరిఖనికి రానున్నారు. రామగుండం అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు మద్దతుగా నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. ఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సభ నిర్వహించనుండగా, బీఆర్ఎస్ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

- పెద్దపల్లి, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)

.. 2లో

# రామగుండం.. నవశకం

## స్వరాష్ట్రంలో అభివృద్ధికి కేరాఫ్‌లా పారిశ్రామిక నగరి

- సీఎం కేసీఆర్ సహకారం.. ఎమ్మెల్యే చందర్ కృషి
- ఓవైపు అభివృద్ధి.. మరోవైపు కార్మిక సంక్షేమం
- నియోజకవర్గంలో విప్లవాత్మక మార్పులు
- వేల కోట్ల నిధులతో పనులు
- చేరువైన మెడికల్ కళాశాల
- అందుబాటులోకి కమిషనరేట్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్ కోర్టు
- ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్‌కు పునాది
- సింగరేణి కార్మికులకు అనేక వరాలు
- తొమ్మిదిన్నరేండ్లలో స్పష్టమైన మార్పు

..వివరాలు 10లో



‘తలాపునా పారుతోంది గోదారీ.. నీ సేను నీ సెలుకా ఎడారీ.. రైతన్నా నీ బతుకూ.. అమాసా.. ఎన్టీపీసీ చూస్తోంది తమాషా..’ అంటూ నాడు అంతర్గాంకు చెందిన విప్లవ, ఉద్యమ కవి రచయిత మల్లావజ్జల సదాశివుడు రాసిన ఈ పాట రామగుండం ప్రాంతం కష్టాలు, కన్నీళ్లను కండ్లగట్టింది.

‘ఏ మున్నదక్కో.. ఏమున్నదక్కా.. ముల్లె సదురుకున్న ఎల్లిపోతావున్నా.. ఈ ఊళ్ల నాకింక ఏమున్నదక్కా..’ అంటూ ఆయన రాసిన మరోపాట ఆనాడు ఇక్కడ పారిశ్రామిక, వ్యవసాయం రంగం దెబ్బతిని, వలస బాటపట్టిన ప్రజల దయనీయ స్థితికి అద్దం పట్టింది.

పై రెండు పాటలు చాలు.. సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నియోజకవర్గ దుస్థితిని తెలుపడానికి.. రామగుండం పారిశ్రామిక ప్రాంతం అన్ని వనరులున్నా, నాటి ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అన్నింటా వెనుకబడి పోయింది. పక్కనే గోదావరి పారుతున్నా భూములకు నీరందక.. పరిశ్రమలకు కరెంట్ లేక వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు కుదేలు కాగా, ఎంతో మంది ఆగం కావాల్సి వచ్చింది. ఇంకా రోడ్లు, మౌలిక వసతుల జాడ లేక కనీస అభివృద్ధికి నోచుకోలేక పోయింది. కానీ, ఇయాళ ఈ పారిశ్రామిక ప్రాంతం ప్రగతికి కేరాఫ్‌లా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ తోడ్పాటు, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృషితో అన్నింటా ఆదర్శంగా నిలుస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుతో గోదావరి నిండు కుండలా మారగా, ఓవైపు అభివృద్ధి.. మరోవైపు సింగరేణి కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగింది. రాష్ట్ర సర్కారు సింగరేణికి జీవం పోయడంతోపాటు కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపింది. మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసి విద్యార్థుల వైద్య విద్య కలను సాకారం చేసింది. హైదరాబాద్ లాంటి నగరాలకే పరిమితమైన ఇండస్ట్రియల్, ఐటీ పార్క్‌లకు ఇక్కడ పునాది రాయి వేసింది.

- పెద్దపల్లి, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ)



## కేసీఆర్ అచ్చినంకనే ఎదిగినం

### ఈ ఒక్కసారి పుట్ట మధన్ననే గెలిపిద్దాం

- డెబ్బై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో మనకు ఏం చేయలె
- అప్పుడు రైతుబంధు లేదు, సాగునీరు లేదు
- ఇప్పుడు రైతుబంధు, రైతుబీమా అత్తున్నది
- శ్రీధర్‌బాబును చిన్నప్పటి సంది జూత్తున్న
- ఆయన చేసిందిలేదు.. పోయింది లేదు
- పెంచికల్‌పేట్‌లో మహిళా రైతు అనవేన రమ్య భావోద్వేగం

.. 12లో

# కాంగ్రెస్ పాలనే దరిద్రం

కాంగ్రెస్ పాలనే దరిద్రం. యాభై ఏండ్లకు పైగా అధికారంలో ఉన్నా చేసిందేమీ లేదు. నాడు అన్నదాతను గోస పెట్టింది. కరెంట్ సక్కగియ్యలె. నీళ్లియ్యలె. కండ్ల ముందే పంటలు ఎండుతున్నా పట్టించుకోలె. ఆఖరుకు రైతు అప్పుల బాధతో



సచ్చిపోయినా పట్టించుకోలె. ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతూ వస్తున్నది. అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, ఝూటా మాటలతో పరేషాన్ చేస్తున్నది. అన్నదాతల జీవితాల్లో నిప్పులు పోయాలని చూస్తున్నది. 24 గంటలు మంచిగున్న కరెంట్‌ను తీసేసి 3 గంటలు ఇస్తదట. అట్లయితే మళ్లీ పాతరోజులే మళ్లత్తయ్. మోటర్లకు మీటర్లు కూడా వస్తయి. మా బతుకులు ఆగమైతయి. ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మనే నమ్మం. ఆ పార్టీకి ఓట్లతో బుద్ధి చెబుతం. ఎవుసాన్ని పండుగలా మార్చి, తమ గోస తీర్చిన కేసీఆర్‌ను మళ్లోసారి గెలిపించుకుంటం.

- ఒడ్నాల శ్రీనివాస్, రైతు, కాల్వశ్రీరాంపూర్



- నమ్మితే మళ్లీ పాత రోజులే
- 24గంటలు కరెంట్ తీసేస్తరు.. మూడు గంటలే ఇస్తరు
- అది ఎప్పటిస్తరో తెల్వదు
- 10 హెచ్‌పీ మోటర్లతో బతుకులు ఆగమే
- మోటర్లకు మీటర్లు పెడుతరు.. నిండా ముంచుతరు
- ఈ ఎన్నికల్లో ఆ పార్టీని తరిమికొడుతం
- కరెంటిచ్చిన కేసీఆర్‌కే మద్దతిస్తం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు

..మధ్య పేజీలో

# ధరణి పోతే అరిగోసే



ధరణిని బంగాళాఖాతంలో వేస్తమని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టింది. అదే జరిగితే పాత కథే మొదలైంది. పునరావృతమైతది. మళ్లీ పైరవీకారులు, లంచగొండులు, దళారుల దందా రాజ్యమేలుతది. పట్వారీ, వీఆర్వో వ్యవస్థలు వస్తయ్. భూములకు భద్రత ఉండదు. పైసలు ఇవ్వనిదే ఏ ఫైలూ ముందుకు కదలదు. లంచమిస్తే భూ రికార్డులు మారుతయ్. ఒకరి భూములు ఇంకొకరి పేరుపైకి ఎక్కుతయ్. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గొడవలు మొదలైతయ్. మళ్లీ ఆ రోజులు రావద్దన్నా.. ధరణి ఉండాలన్నా.. బీఆర్ఎస్‌ను మనం కాపాడుకోవాలె. రైతులందరూ సీఎం కేసీఆర్‌కు ఓటేసి గెలిపించుకోవాలె. ధరణిని రద్దు చేస్తామన్న కాంగ్రెస్‌ను రద్దు చేయాలె.

-మారగోని సమ్మయ్య, ఆరెంద, మంథని రూరల్.